www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 31 ఆగస్టు 2025
5
చిత్తూరు

రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ విజేతగా గురుచరణ్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జాతీయ స్థాయి క్రీడా దినోత్సవాన్ని పురస్కరించు కొని విశాఖపట్నంలో నిర్వహించిన బాస్కెట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో చిత్తూరుకు చెందిన బాస్కెట్ బాలు క్రీడాకారుడు గురుచరణ్ ప్రథమ బహుమతి సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి లక్ష రూపాయల బహుమతితో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

జ్ఞాపిక స్వీకరిస్తున్న బాస్కెట్ బాల్ విజేత గురుచరణ్

'సంతోష' సంద్రం...పరమసముద్రం

"'కల' సాకారమైన వేళ కన్నులపండువగా.. 'జలహారతి'తో పులకించిన 'పుడమి' కుప్పానికి రెండేళ్లముందే కృష్ణాపుష్కరాలు"


వినాయకుని వేడుకల్లో...

కృష్ణాజలాల్లో...లాహిరి లాహిరి లాహిరిలో..

'స్త్రీ శక్తి' బస్సులో...

చంద్రబాబు సమక్షంలో 6 ఎంఒయూలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, కుప్పం

ఎన్టీఆర్ కల సాకారమైన వేళ.. కన్నుల పండువగా జనం చంద్రబాబుకు నీరాజనం పలికారు.. పరమసముద్రం వద్ద హంద్రీనీవా బ్రాంచి కెనాల్ 'సంతోష'సంద్రమయ్యింది.. 'జలహారతులతో' పుడమి పులకించింది.. కుప్పానికి రెండేళ్లముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయా? అన్నట్లుగా నియోజకవర్గ ప్రజలు సంబరాలు చేసుకున్నారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం బ్రాంచి కెనాల్ వరకూ 'స్త్రీ శక్తి' బస్సులోనూ, బ్రాంచి కెనాల్‌లో బోట్‌లోనూ షికార్లు చేశారు.. స్థానిక ప్రజలతో మాటామంతీ కలిపి సూపర్‌సిక్స్ అమలు తీరుపై ఆరా తీశారు.. సంప్రదాయ పంచెకట్టులో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల, ఎంఎల్‌సి శ్రీకాంత్‌తో కలిసి 'జలహారతి' నిర్విఘ్నంగా నిర్వహించారు.కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల వద్ద ప్రారంభమైన హంద్రీనీవా 738 కిలోమీటర్లు ప్రయాణించి కుప్పం పరమసముద్రానికి 27 లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా సాగు, తాగునీటిని తరలించారు. ఈ సందర్భంగానే జరిగిన బహిరంగసభలో ఆరు ఎంఒయులను చేసుకున్నారు. రాయలసీమను రత్నాల సీమగా అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చే ఏడాది హంద్రీనీవా నీరు చిత్తూరుకు తరలించడమే తన లక్ష్యమని చంద్రబాబు ప్రకటించారు. కుప్పం బ్రాంచి కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ను పరిశీలించారు. రిజర్వాయర్లను, చెరువులను ఏ స్థాయిలో నింపామనే విషయాన్ని సిఎంకు మంత్రి, ఇరిగేషన్ అధికారులు వివరించారు. చంద్రబాబు జలహారతి సందర్భంగానే నియోజకవర్గ వ్యాప్తంగా 60 చోట్ల జలహారతి కార్యక్రమాలను టిడిపి శ్రేణులు నిర్వహించారు. హంద్రీనీవా విస్తరణ పనుల పైలాన్‌ను సిఎం ఆవిష్కరించారు. కుప్పంలో 3,908 కోట్ల పెట్టుబడులతో 12 పరిశ్రమలు వచ్చాయని, 15,600 మందికి ఉద్యోగాలు, 26,581 మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని చెప్పారు. 'ఐ-ఫోన్' ఛాసెస్ ఉత్పత్తి చేసేలా హిందాల్కో సంస్థ యూనిట్ ప్రారంభించనుందని వెల్లడించారు. ప్రపంచంలో ఉన్న టెక్నాలజీనంతా కుప్పానికి తెస్తానన్నారు.

ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల జిల్లా పర్యటన ముగించుకుని బెంగళూరు తిరుగు ప్రయాణమయ్యారు. కుప్పం నియోజకవర్గంలో పలు అభివద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం ముఖ్యమంత్రి శనివారం సాయంత్రం 5.45 గంటలకు పరమ సముద్రం వద్ద బహిరంగ సభ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలికాప్టర్ లో బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. తిరుగు ప్రయాణం అయిన ముఖ్యమంత్రి కి ఎం ఎల్ సి, విప్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్ పి మణికంఠ చందోలు, జే సి జి.విద్యాధరి, కడా పిడి వికాస్ మర్మత్, ఆర్ టి సీ వైస్ చైర్మన్ ముని రత్నం నాయుడు, కుప్పం ఆర్ డి ఓ శ్రీనివాసులు వీడ్కోలు పలికారు.

గణపయ్యను దర్శించుకున్న చంద్రబాబు

కుప్పం పట్టణం ప్యాలెస్ రోడ్డులో శ్రీ మంజునాథ వినాయక సేవా సంఘం వారు ఏర్పాటు చేసిన రావణబ్రహ్మ రూపంలో ఉన్న గణనాథుని సీఎం చంద్రబాబు దర్శించుకున్నారు. కుప్పం మండలం పరమసముద్రం కష్ణా జలాలకు జల హారతి ఇచ్చేందుకు ఆర్టీసీ బస్సులో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో వెళుతూ గణనాధుని సీఎం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ మంజునాథ వినాయక సేవా సంఘం హర్ష ధర్మతేజ, కమిటీ సభ్యులు సీఎంకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నూతన దంపతులకు ఆశీర్వాదం



వినాయక పాఠశాల జ్యోతీష్వర్ సోదరుడు సతీష్ దీపిక నూతన దంపతలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, డాక్టర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సమక్షంలో ఆరు ఎంఒయులు ఇవే..

- కుప్పం పరిధిలో వ్యర్థాల నుంచి సంపద కార్యక్రమం అమలు కోసం ఎజిఎస్-ఐటిసితో ఒప్పందం. వ్యర్థాల సుస్థిర నిర్వహణపై ఇంటింటి ప్రచారం, పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలను 15ఏళ్లపాటు నిర్వహించేలా ఒప్పందం.
- కుప్పంలో మహిళాపారిశ్రామికవేత్తలను తయారు చేయడం, మహిళాసంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ అంశాలపై షీలీడ్స్ సంస్థతో ఒప్పందం.
- కుప్పంలో ఫైబర్‌బోర్డు ఉత్పత్తి కోసం కింగ్స్ వుడ్ డెకార్‌ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం. రూ.1100 కోట్ల పెట్టుబడితో మీడియం డెన్సిడీ ఫైబర్ బోర్డును ఉత్పత్తి చేయనున్న కింగ్స్ వుడ్ సంస్థతో ఒప్పందం. ఈ యూనిట్ ఏర్పాటుతో 2012 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు.
- కుప్పంలో టు సీటర్‌ట్రైనింగ్ ఎయిర్ క్రాఫ్ట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసిన పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్ రూ.150 కోట్ల పెట్టుబడితో ఏడాదికి 70నుంచి 100 మందికి శిక్షణకు ఉపయోగించే టు సీటర్ విమానాలను తయారు చేయనున్న సంస్థ. మొత్తం 250 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.
- బెంగుళూరుకు చెందిన స్పేస్ టెక్నాలజీ సంస్థ ఎత్రెయాల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్ సంస్థతో అవగాహనా ఒప్పందం. మీడియం లిఫ్ట్ లాంచింగ్ రాకెట్ రేజర్ క్రెస్ట్ ఎంకె-1 తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం అవగాహనా ఒప్పందం చేసుకున్న ఎత్రెయాల్. రూ. 500 కోట్ల పెట్టుబడిని మూడు దశల్లో పెట్టేలా కార్యాచరణ, మొత్తం 500 మందికి ఉద్యోగ అవకాశాలు
- అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ ఏర్పాటు చేసేందుకు రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ తో ఒప్పందం. రూ.300 కోట్ల పెట్టుబడితో 15 వేల మందికి ఉపాధి కల్పించేలా ప్రతిపాదన సమర్పించిన రెడ్ బెర్రి ఫుడ్ లాజిస్టిక్స్ సంస్థ. మామిడి, జామ, టమాటో పల్పింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్న రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్.
- అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఏలీప్) భాగస్వామ్యంతో కుప్పంలో అద్వితీయమైన గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కుకు సిఎం శంకుస్థాపన చేశారు. వంద కోట్ల పెట్టుబడులతో రెండువేల మందికి ఉపాధి లక్ష్యంగా ఈ పార్కును అభివృద్ధి చేయనున్నారు.

పట్టు వస్త్రాలు తీసుకెళుతున్న దుర్గమ్మ ఆలయ ఈవో శీనానాయక్

వరసిద్ధి ఆలయానికి దుర్గమ్మ పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి దేవస్థానం నుండి స్వామికి సంప్రదాయంగా పట్టు వస్త్రాలను విజయవాడ దేవస్థానం ఈవో శీనానాయక్, ప్రధాన అర్చకు లు దుర్గాప్రసాద్ స్వామివారికి శనివారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ ఈవో పెంచల కిషోర్ వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం , చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎస్‌వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ధనంజయ, ధనపాల్, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిట్టిబాబు పాల్గొన్నారు.

మొగిలీశ్వర స్వామి హుండీ ఆదాయం రూ. 3,98,095

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: మొగిలీశ్వర స్వామి హుండీ ఆదాయం మూడు లక్షల 98 వేల 95 రూపాయలు వచ్చిందని దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ శ్వేత అన్నారు. శనివారం మండలంలోని మొగిలి గ్రామంలో శ్రీ కామాక్షి సమేత మొగలిరేశ్వర స్వామి ఆలయంలో మూడు నెలల హుండీ లెక్కించారు. హుండీ రూ.3,52,276 అన్నదానం రూ. 45,819 ఆదాయం వచ్చినట్టు 3,98,095 రూపాయలను మొగులేశ్వర స్వామి బ్యాంకు ఖాతాలోకి జమ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త విజయ్ కుమార్, కార్యనిర్వహణ అధికారి ముని రాజులు, హెడ్ కానిస్టేబుల్ బాబు, పలువురు ఆలయ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఛాంపియన్‌కు సన్మానం

ప్రజాశక్తి- పలమనేరు: తిరుపతిలో కెవిఎస్ గ్రౌండ్స్ తుమ్మలగుంటలో శనివారం నిర్వహించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా లెవెల్ ఛాంపియన్‌షిప్ 2025లో, పలమనేరుకు చెందిన యూనివర్సల్ స్కూలు ఎనిమిదవ తరగతి విద్యార్థిని నిధిశ్రీ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పలువురు ఆ విద్యార్థినిని శనివారం సన్మానించారు. అండర్ 14 విభాగంలో లాంగ్ జంప్ 2.95 మీటర్లు. రన్నింగ్ 60 మీటర్స్ 9.95 సెకండ్లు, షాట్ పుట్ బ్యాక్ త్రో 12 మీటర్లు..ఈ మూడు విభాగాలలో శ్రీపురం సురేష్ కుమార్, గిరిజా వాణిల కుమార్తె నిధి శ్రీ రెండవ స్థానం సాధించి తర్వాత స్థాయికి ఎంపికయింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని లక్ష్మీపతి మిత్ర బృందం ఆ అమ్మాయిని వారి ఇంటి వద్దకు వెళ్లి శాలువా, జ్ఞాపిక, నగదు పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయి మరిన్ని అవార్డులు భవిష్యత్తులో గెలుచుకోవాలని, అంతర్జాతీయ స్థాయిలో, అథ్లెటిక్స్‌లో భారతదేశం తరపున పాల్గొనాలని దీవించి ఆకాంక్షించారు.

జిల్లా ఛాంపియన్ షిప్ సాధించిన నిధిశ్రీని సన్మానిస్తున్న దృశ్యం

శ్రీ వరసిద్ధి వినాయకుని ఆలయానికి రూ. 25 లక్షల విరాళం

ప్రజాశక్తి-ఐరాల:

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నిత్యాన్నదానికి విజయవాడకు చెందిన గుమ్మడి అన్వేష్ , వారి కుటుంబ సభ్యులు శనివారం భారీ విరాళం 25 లక్షల రూపాయలను ఈవో పెంచల కిషోర్‌కు అందించారు. ఈవో పెంచల కిషోర్ వారికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు, సూపరింటెండెంటు వాసు, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు పాల్గొన్నారు.


దాతలకు శేషవస్త్రం, చిత్రపటాలు అందిస్తున్న ఈవో పెంచల కిషోర్

స్మార్ట్ సరే..నిత్యావసరాలు పెంచరే..?

ప్రజా'దృష్టి'

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: తెల్లరేషన్ కార్డుల స్థానంలో ప్రభుత్వం స్మార్ట్ కార్డులు తీసు కొచ్చింది. మల్టీ ఫర్పస్ స్మార్ట్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా నిత్యసరాలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాలకు ఇతర అవసరాలకు అనుగుణంగా రేషన్ కార్డుల స్థానంలో తీసు కొస్తున్న స్మార్ట్ కార్డులు ఎంతో ఉపయోగ పడుతాయి అంటోంది. ఇదంతా సరే.. రేషన్ కార్డులు ప్రస్తుతం బియ్యం, చక్కెరకు పరమిత మవుతున్నాయి. కందిపప్పు, పామాయిల్, గోధుమ పిండి, రాగులు, జొన్నలు, గోధుమలు వంటి నిత్యవసరాలు కూడా పంపిణీ చేయాలని తెల్లరేషన్ కార్డుదారులు కోరుతున్నారు.

ఇంటింటికీ రేషన్ సరఫరా ఎండియు వాహనాలు నిలిపివేయడంతో రేషన్ షాపుల వద్ద గంటల తరబడి నిలబడాల్సి వస్తోంది. వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దే రేషన్ సరఫరా చేయాలనే నిబంధనలున్నా కొందరు రేషన్‌డీలర్లు అమలు చేయకపోవడంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందంటున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2,901 చౌక దుకాణాల ద్వారా 11,74,438 తెల్లరేషన్‌కార్డు దారులు వున్నారు. చిత్తూరు జిల్లాలో 5,43,202, తిరుపతిలో 3,66,814, అన్నమయ్య జిల్లా పరిధిలో 2,64,422 కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా బియ్యం 11,74,438 కేజీలు, చక్కెర 62,9,894 కేజీలు పంపిణీ చేస్తోంది. రేషన్‌కార్డులోని సభ్యుడికి ఐదు కేజీల బియ్యం, అంత్యోదయ కార్డుదారులకు 35 కేజీలు పంపిణీ అవుతోంది. రేషన్‌షాపుల విషయానికి వస్తే చిత్తూరు 1,379, తిరుపతి 897, అన్నమయ్య 625 షాపుల ద్వారా ప్రతి నెలా రేషన్ పంపిణీ చేస్తున్న డీలర్‌కు నెలకు రూ. 18 వేలు గౌరవేతనం అందిస్తోంది. ప్రతి నెలా ఒకటో తేదీ నుండీ 15వ తేది వరకు డీలర్‌షాపు నుండీ లబ్ధిదారులకు ఉదయం 6 గంటల నుండి మధ్యహ్నాం 12 వరకు మధ్యాహ్నాం 3 నుండి సాయంత్రం 7 గంటల వరకు రేషన్ పంపిణీ చేయాల్సి ఉంటుంది. కొన్ని డీలర్ షాపులు సమయ పాలన పాటించడం లేదనే విమర్శలున్నాయి.

స్మార్ట్ కార్డులు సరే సరుకులేవి?

కూటమి ప్రభుత్వం పాతరేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు తీసు కొచ్చింది. ప్రస్తుతం రేషన్ షాపులో బియ్యం, చక్కెర మినహా ఇతర నిత్యవసరాలు సరఫరా చేయడం లేదు. ప్రభుత్వ సబ్సిడీతో బియ్యం చక్కెరతో పాటు గోధుమ పిండి, పామాయిల్, కందిపప్పు సరఫరా చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. స్మార్ట్‌కార్డుల జారీలో కూడా ఆంక్షలు పెడుతున్నట్లు తెలుస్తోంది. కొందరు రేషన్‌షాపు డీలర్లు కులధృవీకరణ పత్రాలు తీసుకురావాలని కోరుతున్నట్లు సమాచారం. చిత్తూరు జిల్లాలో స్మార్ట్ కార్డుల పంపిణీ అంతమాత్రంగా సాగింది. స్మార్ట్ కార్డు వల్ల ఉపయోగా లేమిటో తెలపాలని లబ్ధిదారులు కోరుతున్నారు. స్మార్ట్ కార్డుల వల్ల కలిగే ప్రయోజనాలను రేషన్ సరఫరా షాపులు వద్ద డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలంటున్నారు.

డ్రైనేజీలు నిల్..అపరిశుభ్రత ఫుల్..

- వర్షం వస్తే మురుగు నీళ్లు ఇళ్లలోకి..
- వ్యాధుల భయంతో భయాందోళన
- ఇదీ నడింపల్లి బిసి కాలనీ దుస్థితి

ప్రజాశక్తి- శాంతిపురం: పల్లెల్లో సిమెంటు రోడ్లు వేసి బాగా అభివృద్ధి చేస్తున్నామని కూటమి ప్రభుత్వం చెబుతోంది.. ఏ ప్రభుత్వ హయాంలో లేని విధంగా గ్రామాల అభివృద్ధి తమ పాలనలో సాగుతోందని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వ మాటలు ఏమాత్రం అమలు కావడం లేదనేందుకు తార్కాణం శాంతిపురం మండలం నడింపల్లి బిసి కాలనీ దుస్థితి పరిశీలిస్తే అర్థం అవుతుంది..

వీధుల్లో మడుగులా చేరుతున్న వర్షపు నీరు

డ్రైనేజీలు నిల్.. అపరిశుభ్రత ఫుల్

శాంతిపురం మండలం నడింపల్లి గ్రామ పంచాయతీ నడింపల్లి బిసి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేదు. ఈ కారణంగా మురుగు కాలువ నీరు జనావాసాల మధ్యలో పారుతోంది. ప్రస్తుత వర్షాకాలంలో మురుగు నీరు ఇళ్లలోకి వస్తోంది. దీంతో ఈ గ్రామంలో ఎక్కడ చూసినా అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దోమలు విజృంభిస్తూ ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వర్షం వస్తే వీధి నీళ్లు ఇళ్లలోకి..

డ్రైనేజీలు అసలు లేకపోవడంతో గ్రామంలో ప్రవహించే మురుగు నీరు వీధుల్లో మడుగులా ప్రవహిస్తోంది. ఈ మురుగు నీరే వర్షాల సమయంలో తమ ఇళ్లలోకి ప్రవహిస్తోందని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చెరువులను తలపించే విధంగా తమ గ్రామంలో నీరు ఇంటి ఆవరణలో, ఇంటి లోపలికి ప్రవేశిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ సమయంలో బకెట్ల సాయంతో ఇంటి నుండి నీటిని తోడి బయటకు తరలించాల్సి వస్తోందని వారు పేర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని గతంలో అధికారులకు విన్నవించుకున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.

ఇళ్లలోకి ప్రవేశిస్తున్న వర్షపు నీరు

అయితే తమ మొరను ఎవరూ ఆలకించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యాధులతో భయాందోళన

డ్రైనేజీలు లేకపోవడంతో గ్రామంలో వీధుల్లో ఎక్కడ చూసినా మురుగు నీరు చేరి దోమలు అధికమై వివిధ వ్యాధులను వ్యాపింపజేస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. వ్యాధులతో సతమత మవుతున్నార న్నారు. సంబంధిత అధికారులు వెంట నే స్పందించి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి తమ ఆరోగ్యానికి భద్రత కల్పించాలని వారు కోరుతున్నారు.

ఇంట్లోకి వచ్చిన నీటిని బక్కెట్లతో తోడి పోస్తున్న మహిళలు

సెంచరీ కొట్టిన క్యారెట్

- కూరగాయల ధరలు పైపైకి..
- కొనలేక సామాన్యుడు విలవిల

ప్రజాశక్తి -బంగారుపాలెం:

కూరగాయల ధరలు పైపైకి వెళుతున్నాయి. సామా న్యుడికి అందు బాటులో లేకపోవడంతో కొనుగోలు చేయలేక బెంబేలెత్తుతున్నారు. ఇటు వినాయక చవితి పండుగను నామమాత్రంగా చేసుకోవాల్సి వచ్చిందని వాపోతున్నారు. ప్రతి కూరగాయ ధర కేజీ 80 రూపాయలు వరకు ధర పలుకుతుండడంతో సంతకు వచ్చిన సామాన్యుడు ఖాళీ సంచితో వెను దిరుగుతున్నాడు. పెరిగిన కూర గాయలను కొనడం ఎలా? అని ఆందోళన చెందుతున్నాడు.

బంగారుపాలెం మండల కేంద్రంలోని శనివారం నిర్వహించే వారపు సంతలో పేదలకు ఇష్టమైన క్యారెట్ వంద రూపాయలు ధర పలకడంతో క్యారెట్ తినేందుకు పేద ప్రజలు కష్ట పడుతున్నారు. దీనికి తోడు కందగడ్డ కేజీ 80 రూపాయలకు విక్రయిస్తున్నారు. వంకాయలు, దొండకాయలు సైతం కొనలేనంతగా 40 నుండి 60 రూపాయల మధ్యలో అమ్ముతున్నారు. ఆకు కూరలు సైతం కట్ట 20 రూపాయలు పైనే అమ్ముతున్నారు. దీంతో క్యారెట్ సెంచరీ కొట్టిందనే విషయం తెలిసి, ప్రతి కూరగాయలు 80 రూపాయలు పైనే ధర పలుకుతున్నాయని తెలిసి సామాన్యులు కొనుగోలు చేయలేక ఆందోళనతో ఏం కొనాలో.. ఏం తినాలో తెలియడం లేదని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం


వెంకటరమణ దంపతులను సన్మానిస్తున్న ఎంపీడీవో

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం నెల్లిమంద పంచాయతీ కార్యదర్శిగా వెంకటరమణ విధులు నిర్వహిస్తూ శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా శనివారం వెంకట రమణ దంపతులను మండల అన్ని శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, కార్యదర్శి బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నారాయణ మాట్లాడుతూ సౌమ్యుడుగా ఉంటూ తన ఉద్యోగ బాధ్యతల పట్ల ఎప్పుడూ నిర్లక్ష్యం లేకుండా ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ ఇతరులను నొప్పించకుండా ఎంతో పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమంద సర్పంచ్ చంద్రశేఖర్, ఈవో ఆర్ డి లక్ష్మీదేవి, ఏపీవో షౌకత్, ఏపీఎం శివ, పంచాయతీ కార్యదర్శులు, బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం: టిడిపి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని 32వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హైమావతి అన్నారు. స్మార్ట్ కార్డులను 32 వ డివిజన్‌లో చౌక దుకాణం ద్వారా లబ్ధిదారులకు ఆమె శనివారం అందించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ మహోన్నత విజయం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో ఓ ప్రత్యేక స్థానం సంపాదించు కున్నారన్నారు. ఆయన అడుగుజాడల్లో విజన్ అనుసరిస్తూ చిత్తూరు నియోజకవర్గ రూపురేఖలను మార్చడానికి కంకణ బద్ధులైన చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి కర్త ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌కు తమ వంతు సహకారాలు అందిస్తామన్నారు. చిత్తూరు నియోజకవర్గ రూపురేఖలను మార్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సెక్రటరీ యోగేశ్వర్, వీఆర్వో కిషోర్, వెల్ఫేర్ సెక్రటరీ రాజశేఖర్, ప్లానింగ్ సెక్రటరీ హారిక, మహిళ పోలీస్ కల్పన, చౌక దుకాణ డీలర్ లత సోము, నాయకులు త్రిలోక్ చంద్ర పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం సిలబస్ పూర్తి చేయాలి

సిఆర్‌సి సమావేశంలో ఎంఈఓ ఆదేశం

ప్రజాశక్తి -సోమల: విద్యార్థులకు పాఠశాలల్లో ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు పూర్తి చేసి విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించాలని ఎంఈఓ విజయకుమారి అన్నారు. సోమల నంజంపేట పెద్ద ఉప్పరపల్లి కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిఆర్‌సి సమావేశాలను మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించారు. పెద్ద ఉప్పరపల్లి, నంజంపేట సిఆర్‌సి లను ఎంఈఓ విజయకుమారి తనిఖీ చేసి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ ప్రతిమల నిమజ్జనం యువకులు ఉత్సాహంతో నిర్వహించారు. శనివారం మండల కేంద్రమైన రామకుప్పంలో వినాయక ప్రతిమలను పురవీధుల్లో మంగళ వాయిద్యాలు టపాకాయలు, బాణాసంచా పేల్చి విహరింపజేశారు. స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. నిర్వాహకులు అన్నదాన ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ చేస్తున్న దాత

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరు మండల కేంద్రం లోని ప్రభుత్వ హైస్కూల్‌కు 1990-91 విద్యా సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థి తులసిరామ్ పాఠశాలకు రూ.50వేల విలువైన ఫ్యాన్లను వితరణ చేశారు. శనివారం ఉదయం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారామయ్యకు రిటైర్డ్ ఎంఈవో గుర్రప్ప నాయుడు చేతులు మీదుగా పూర్వ విద్యార్థి తులసీ రామ్ అందించారు. పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం తరగతి గదులలో ఫ్యాన్లను ఉపయోగించాలని కోరారు. తమ బ్యాచ్ లోని పూర్వ విద్యార్థులు సైతం త్వరలో పాఠశాల అభివృద్ధికి ప్రణాళికతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు చేయూత నందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ హరిబాబు, పూర్వ విద్యార్థులు రవి, ధనరాజ్, ప్రకాష్, శ్రీరాముల్ రెడ్డి, మునస్వామి, కుమారి, కుమార్ పాల్గొన్నారు.

బాలికల వసతి గృహానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కమ్మనపల్లిలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాలలో నిర్మించనున్న బాలికల వసతి గృహానికి ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. శ్రీ లక్ష్మీ ప్రసాద్ ఛారిటీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ అనుమతితో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో ఈ హాస్టల్ నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, కొత్త సంస్కరణలతో సమర్థవంతమైన విద్యా వ్యవస్థను అమలు చేస్తున్నామని తెలిపారు. పలమనేరు ఎడ్యుకేషన్ హబ్‌గా ఎదగడానికి అన్ని అవకాశాలున్నాయని, యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో ఈ విషయంపై చర్చించానని ఆయన గుర్తు చేశారు. సమాజ హితానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని, పాఠశాల వసతిగృహ నిర్మాణానికి ముందుకు వచ్చిన ట్రస్ట్ నిర్వాహకులు అభినందనీయులని ఎమ్మెల్యే ప్రశంసించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బోరు మోటార్‌ను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ఇఐ సొసైటీ సెక్రటరీ మస్తానయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ సుమిత్ర, టిడిపి మండలాధ్యక్షులు కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, సింగిల్ విండో చైర్మన్ నాగరాజు, శ్రీ లక్ష్మీ ప్రసాద్ ఛారిటీస్ ఫౌండేషన్ నిర్వాహకులు వంశీధర్, సత్య, తదితరులు పాల్గొన్నారు.


బాలికల వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను కలిసిన ఎమ్మెల్యే మురళీమోహన్

లోక్‌సభ స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చిత్తూరు (యాదమరి): ఒడిశా భువనేశ్వర్‌లోని లోక్ సేవా భవన్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండవ రోజు నిర్వహిస్తున్న ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ కమిటీ చైర్మన్ల జాతీయ సదస్సు సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ లోక్‌సభ స్పీకర్ డాక్టర్ ఓం బిర్లాని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌సి, ఎస్‌టి వర్గాల అభివృద్ధి, గ్రామ స్థాయిలో పథకాల అమలు, విద్య, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి పలు అంశాలపై చర్చించారు.

పాఠశాలలకు కెరీర్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి -విజయపురం: విజయపురం క్లస్టర్ రిసోర్స్ సెంటర్‌లో ఉన్నత పాఠశాలకు బాలల మంచి కథలు, కెరీర్ గైడెన్స్ రిసోర్స్ పుస్తకం, విద్యార్థుల కెరీర్ కృత్య పుస్తకం, కెరీర్ గైడెన్స్ టీచర్ హ్యాండ్ బుక్, ప్రాథమిక పాఠశాలకు 1,2 తరగతుల విద్యార్థులకు సంసిద్ధత కార్యక్రమం నిర్వహణ పుస్తకాలను ఎంఈవో హరిప్రసాద్ శనివారం పంపిణీ చేశారు. ఈ పుస్తకంలోని విషయాలును ఉపాధ్యాయులు అవగాహన చేసుకొని విద్యార్థులకు వివరించాలని ఎంఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుమతి, దొరస్వామి, సిఆర్‌సి కార్యదర్శి వెంకమరాజు పాల్గొన్నారు.

టీచర్ హ్యాండ్ బుక్‌తో బోధన సులభతరం

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : టీచర్ హ్యాండ్ బుక్‌తో బోధన సులభతరం అని ఎంఈవో శ్రీదేవి అన్నారు. శనివారం ఎం కొత్తూరులో నిర్వహించిన క్లస్టర్ స్కూల్ టీచర్ల సమావేశంలో పాల్గొన్న ఆమె ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. ఇప్పటి వరకు పాఠ్య ప్రణాళిక తయారు చేసుకుని దాని ఆధారంగా బోధించేవారమని ప్రస్తుతం ఎస్‌సీఈఆర్‌టీ సహకారంతో సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా 'సామర్థ్య ఆధారిత బోధన అభ్యసన ఉపాధ్యాయ వనరు' పేరుతో సబ్జెక్టుల హ్యాండ్ బుక్ తయారుచేసి అందిస్తున్నారన్నారు. దీని ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా బోధించడం తేలికవుతుందన్నారు. అకడమిక్ క్యాలెండర్‌లోని పని దినాలతో దీన్ని అనుసంధానం చేశామని అందులో ఏ రోజు ఏ ఛాప్టర్, ఏ టాపిక్ ఎలా చెప్పాలో తేదీలతో సహా వుందన్నారు. పాఠం పూర్తయిన తరువాత ప్రతి పీరియడ్‌లో బోధనా సమయం, ఉపయోగించిన టీఎల్ఎం, అభ్యసన కృత్యాలు, రిమార్కులను ఉపాధ్యాయుడు కరదీపికలో రాయాల్సి ఉంటుందన్నారు.

చెత్తాచెదారం తొలగింపు

ప్రజాశక్తి -వెదురుకుప్పం : మండలంలోని మాంబేడు గ్రామంలో బోరు చుట్టూ వున్న చెత్తాచెదారాన్ని ఆ గ్రామ మహిళ శనివారం తొలగించి శుభ్రం చేయించారు. వెదురుకుప్పం మాంబేడులో చేతి పంపు వుంది. గ్రామానికి మొత్తం విద్యుత్ మోటారు పాడైపోతే ఈ బోరే ప్రధాన ఆధారం. కరువు పరిస్థితుల్లోనూ ఈ బోరే గ్రామాన్ని ఆదుకుంది. పంచాయతీ వారు ఈ బోరు చుట్టు పేరుకు పోయిన చెత్తాచెదారం తొలగించి కొన్ని సంవత్సరాలు అవుతోంది. ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయి.. వ్యాధులు ప్రభలే ప్రమాదం వుంది. చుట్టూ చెత్త, పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా వుంది. స్పందించిన స్థానిక మహిళ చంద్రమ్మ శనివా రం బాధ్యత గా బోరు చుట్టూ ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేసింది. ఆమె వయసు 70 సంవత్సరాలు పైనే అవుతున్నా బాధ్యతగా సమాజ సేవ చేస్తోంది. చేయాల్సిన వారు పట్టించుకోలేదని గ్రామస్తులు ఎంపీడీవో కార్యాలయం వారికి నిందిస్తున్నారు. ఇలా మండలంలో ఎన్ని చేతి బోరులు చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోయి వుందో క్షుణ్ణంగా పరిశీలిస్తే తెలుస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు.

బోరు చుట్టూ చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న వృద్ధురాలు

పౌర హక్కుల దినోత్సవంలో సమస్యలు ఏకరువు

ప్రజాశక్తి- సోమల: మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామానికి సంబంధించిన ఊర మాదిగ పల్లె గ్రామంలో తహశీల్దారు మధుసూదన్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను తహశీల్దారు దృష్టికి తీసుకువచ్చారు. మురుగునీటి కాలువలు పూడిక తీయక పోవడంతో మట్టితో నిండిపోయాయని, వీధి దీపాలు వెలగడం లేదని, దారి సమస్యలు, రేషన్ కార్డు ఆధార్ కార్డు సంబంధించిన సమస్యలను అధికారులకు చెప్పడంతో తహశీల్దారు స్పందించి గ్రామస్తులు తెలిపిన అన్ని సమస్యలను సంబంధిత శాఖ వారికి తెలిపి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తహశీల్దారు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిలకు రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులు అందేందుకు ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని, వారి అభివృద్ధి తోడ్పాటుకు చట్టాలను అమలు చేసినప్పుడే వారు అభివృద్ధి పథంలో నడుస్తారన్నారు. ఇందుకు పౌర హక్కుల దినోత్సవం ఏర్పాటు చేసి వారికి హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన కల్పించి తద్వారా గ్రామాలను ఎస్సీ, ఎస్టీ కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకోవాలని రావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుబక్తుల్లా, వీఆర్వో సురేష్, విఆర్ఏ లత గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొన్న ప్రజలు

నిధులు నిర్వినియోగం చేయొద్దు

- ప్రయోజనకరంగా మార్చండి - వార్డులో పనులపై కౌన్సిలర్లను సంప్రదించరా?
- కౌన్సిలర్లు ఉత్సవ విగ్రహాలా - సమావేశంలో ధ్వజమెత్తిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : బీపీఎస్ 2019, ఎల్ఆర్ఎస్ 2020 నిధుల కింద మున్సిపాల్టీకి మంజూరైన రెండు కోట్ల నిధులను వార్డుకు ఇంత అంటూ ఫలాహారంగా పంచొద్దని వాటిని ప్రయోజనకరంగా మార్చాలని మున్సిపల్ అధికారులపై కౌన్సిలర్ల తీరుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో చైర్మన్ పీజీ నీలమేఘం అధ్యక్షతన కమిషనర్ కృష్ణారెడ్డి శనివారం నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో అజెండాలో పొందుపరచిన బీపీఎస్ 2019, ఎల్ఆర్ఎస్ 2020 నిధుల కింద మున్సిపాల్టీకి మంజూరైన రెండు కోట్ల నిధులతో 29 వార్డుల్లో చేపట్టే పనుల వివరాలు తెలుపుతూ ఆమోదం తెలపాలన్న అంశంపై ఒక్కసారిగా కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. తమ వార్డుల్లో తమకు తెలియకుండా పనులు నిర్ణయించి వాటికి ఆమోదం తెలపడానికి మాత్రం తమకు తెలపడం భావ్యం కాదంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అజెండాలో ఈ అంశం ఉంచే సమయంలో తమకు ఎందుకు తెలియపరచలేదంటూ మున్సిపల్ చైర్మన్‌ను ప్రశ్నించారు. 'మా వార్డులో జరిగే పనులు మాకే తెలియలేదంటే తాము ఈ పదవుల్లో వుండేది ఎందుకు? మేమేమైనా ఉత్సవ విగ్రహాలా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైస్ చైర్మన్ వెంకటరత్నం సమావేశం జరుగుతుండగానే వెళ్లిపోయారు. దీనిపై మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ మున్సిపాల్టీకి 2 కోట్లు మంజూరైందని అందులో చేపట్టే పనుల వివరాలు తెలుపుతూ అజెండాలో మాత్రమే ఉంచామని కౌన్సిలర్లు అభ్యంతరం తెలిపే ఆమోదించామన్నారు. దీనిపై కౌన్సిలర్ దయానిధి మాట్లాడుతూ రాసప్ప కాలనీలో కాలువ సమస్య పరిష్కరించాలంటే నిధులు ఎక్కువగా అవసరమని అయితే అంత నిధులు మంజూరు చేయలేదన్నారు. అక్కడ సమస్య పూర్తిగా పరిష్కారమయ్యేలా నిధులు మంజూరు చేయాలన్నారు. కౌన్సిలర్‌తో సంప్రదించివుంటే ఇలాంటి విషయాలు తెలిపేవారమన్నారు. ఇంద్రయ్య, గోపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎల్లప్పరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీకి నిధులు రావడాన్ని ఎవరూ వ్యతిరేకించ లేదని, ఆ నిధులతో పనులు చేసి సంపాదించాలన్న ఉద్దేశం కూడా లేదని అయితే ఆ నిధులను ప్రసాదం పంచినట్లు 29 వార్డులకు పంచారని దానివల్ల కలిగే ప్రయోజనం శూన్యమనే చెబుతున్నామన్నారు. అన్ని వార్డుల్లో అరకొర పనులు చేయకుండా కొన్ని వార్డుల్లో చేసినా పూర్తిగా ఫలితం ఇచ్చేలా పనులు చేయాలన్నారు. మరోదఫా నిధులు వస్తే చేయని వార్డుల్లో పనులు చేపట్టండన్నారు. పనులలో చేపట్టవలసిన సవరణల గురించి అందరూ చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఈ అంశాన్ని పెండింగ్ ఉంచి 15 రోజుల తరువాత ఒక సమావేశం పెట్టి ఆమోదం తెలుపుతామన్నారు. దీంతో అజెండాలోని ఈ అంశం వాయిదాపడింది. మిగిలిన అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బాలన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశంలో నిలదీస్తున్న కౌన్సిలర్లు

వేలం పాటల్లో రూ.3,09,000 ఆదాయం

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ కమ్మపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద లడ్డూ, పంచముఖ వినాయక బంగారు నాణెం, అష్టలక్ష్మి వెండి హుండీ వేలం పాటలు వేయగా మూడు లక్షల 9 వేల రూపాయల ఆదాయం లభించింది. రూపాయి, పంచముఖ వినాయక బంగారు నాణెం ఈమూరి హరీష్ 1,51,000 రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. అష్టలక్ష్మి వెండి హుండీ తోకల త్రిలోక్ 1,21,000 రూపాయలకు వేలంపాటలో దక్కించు కున్నారు. లడ్డూను తోకల కుమార్ నాయుడు 37,000 రూపాయలకు దక్కించు కున్నారు. మొత్తం 3,09,000 రూపాయల ఆదాయం లభించిందని నిర్వాహకులు తెలిపారు. వీరిని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ తోకల రమేష్ నాయుడు ఘనంగా సన్మానించారు. అనంతరం వినాయక విగ్రహాన్ని గార్గేయ నదిలో నిమజ్జనం చేశారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి -సోమల: మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరులో తహశీల్దారు మధుసూదన్, టిడిపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, సోమల లో సహకార సంఘం చైర్మన్ శివ శంకర్, టిడిపి సీనియర్ నాయకులు పిఎం మల్లికార్జున, జనార్ధన్, చాణక్య, చినబాబు, పెద్ద ఉప్పరపల్లి నెల్లిమంద పంచాయతీలలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

తవణంపల్లి: తవణంపల్లి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి, యూనిట్ ఇన్‌చార్జి గాలి దిలీప్ కుమార్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి మండల తహశీల్దారు సుధాకర్, బీసీ సెల్ అధ్యక్షులు వినాయక, రాష్ట్ర తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ శరవణ కుమార్, ఆ పార్టీ కార్యదర్శి వేలు శెట్టి, సంఘమిత్ర సుజాత గ్రామస్తులు పయని, చంద్రవేలు శెట్టి, రేషన్ షాప్ డీలర్, వీఆర్వో వెంకట ముని, గ్రామస్తులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని నెల్లేపల్లి పంచాయతీలో శనివారం తహశీల్దారు శ్రీనివాసులు, ఎంఈఓ ఆంజనేయులు శెట్టి, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, స్థానిక సర్పంచితో కలిసి కార్డుదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. తూగుండ్రం పంచాయతీలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి వీఆర్వో ప్రభావతి స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గంగాధర నెల్లూరు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను డిప్యూటీ ఎంపీడీవో శివయ్య, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యంతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, జిల్లా టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, క్రిస్టియన్ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి శాంత్ కుమార్, మాజీ పీహెచ్‌సీ చైర్మన్ నరసింహనాయుడు, బూత్ కన్వీనర్ కండిగ శంకర్, టిడిపి మండల కోఆర్డినేటర్ శివప్రసాద్, నియోజకవర్గ టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి గోపి, టిడిపి నాయకులు మురళి రెడ్డి పాల్గొన్నారు.

వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలం పెరుమాళ్లపల్లిలో వెదురుకుప్పం టిడిపి ఇన్‌ఛార్జి మాజీ ఎంపీటీసీ మోహన మురళి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశికళ ఆనంద రెడ్డి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడిరెడ్డి రామకృష్ణారెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దామోదర్ రెడ్డి, వీఆర్వో నరసింహారెడ్డి, రఘునాథరెడ్డి, డీలర్ మధుసూదన్ రెడ్డి, చంగలపండురెడ్డి, తిరుమలరెడ్డి, వెంకటేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మండలం లోని దేవరగుడ్డిపల్లి పంచాయతీ టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి, మాజీ ఎంపీటీసీ మోహన మురళి, మండల అధ్యక్షులు లోకనాథ రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

చిత్తూరు అర్బన్ : చిత్తూరు నగరపాలక పరిధిలో ఇరువారం, జానకారపల్లి చౌక దుకాణాల్లో స్మార్ట్ రేషన్ కార్డులను మేయర్ ఎస్ అముదతో కలిసి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అశోక్, తహశీల్దార్ కులశేఖర్, వెంకటేష్ యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఏపీ షాప్ నంబర్ 24 పరిధిలో లబ్ధిదారులకు శనివారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తమశీల్దారు తహశీల్దారు ప్రసన్నకుమార్, టిడిపి నాయకుడు కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

కొత్తపల్లి మిట్టలో అన్నదానం

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం : ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి మిట్టలో వినాయక చవితి సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయకుని విగ్రహం వద్ద శనివారం మధ్యాహ్నం కొత్తపల్లి మిట్టకు చెందిన టిడిపి నాయకుడు సూరిరెడ్డి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. కొత్తపల్లి మిట్ట కొత్తపల్లి కూడలిలో వరసిద్ధి వినాయక స్వామి ఆలయం పక్కన వినాయక చవితి సందర్భంగా గ్రామస్తులు అంతా కలిసి భారీ విగ్రహం ఏర్పాటు చేశారు. గత నాలుగు రోజులుగా ఈ స్వామివారికి వివిధ రకాల పూజలు నిర్వహించారు. అందులో భాగంగా శనివారం సూరి రెడ్డి భార్య మురళి కుమారుడు నవీన్ అనూష కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. గ్రామంలోని యువత పూర్తి సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పిళ్ళై, కరణం అబ్బు, లోకనాథ్ రెడ్డి, అజిత్ రెడ్డి , రావిళ్ళవినోద్, భార్గవ్, చేతన్, గ్రామ యువత పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE OF CHITTOOR.
E.A.NO. 46 OF 2022
E.P.NO. 23 OF 2019
O.S.NO. 136 OF 2018
Between:
K.Dinakar Reddy ...Petitioner/Decree Holder.
And;
G.Govindamma & 2 others
... Respondents/Judgment Debtors.
To
1) Smt. Sulochana D/o late G.Varadaiah Chetty, aged about 40 years, r/at Pathapalyam village,Irala Mandal, Chittoor District, A.P. **(JDR 6)**
2) Ammulu, d/o of late Gandla Jayarama chetty, Hindu, aged about 40 years, Jangalapalli village, Iruvuram Post, Yadamari mandal,Chittoor District A.P. **(JDR 8)**
Sir,
Please take notice that the above E.A.No. 46 of 2022 in E.P.No. 23 of 2019 for your appearance before the said court. Please be present on 22-09-2025 the said date before the said court at 10-30 A.M. either in person or through an Advocate and to raise objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing date: **22-09-2025**
Sd/-**T.SIVANANDAM,Advocate, Chittoor, Cell No.9440592212**

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE OF CHITTOOR.
E.A.NO. 41 OF 2022
E.P.NO. 07 OF 2020
O.S.NO. 136 OF 2018
Between:
K.Dinakar Reddy ...Petitioner/Decree Holder.
And;
G.Govindamma & 2 others
... Respondents/Judgment Debtors.
To
1) Smt. Sulochana D/o late G.Varadaiah Chetty, aged about 40 years, r/at Pathapalyam village,Irala Mandal, Chittoor District, A.P. **(JDR 6)**
2) Ammulu, d/o of late Gandla Jayarama chetty, Hindu, aged about 40 years, Jangalapalli village, Iruvuram Post, Yadamari mandal,Chittoor District A.P. **(JDR 8)**
Sir,
Please take notice that the above E.A.No. 41 of 2022 in E.P.No.7 of 2020 for your appearance before the said court. Please be present on 22-09-2025 the said date before the said court at 10-30 A.M. either in person or through an Advocate and to raise objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing date: **22-09-2025**
Sd/-**T.SIVANANDAM,Advocate, Chittoor, Cell No.9440592212**

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- రొంపిచర్ల : కారు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మదనపల్లి -తిరుపతి హైవే రోడ్డుపై రొంపిచర్ల క్రాస్ రోడ్డుకు సమీపంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. రొంపిచర్ల మండలం బొమ్మయ్య గారి పల్లి గ్రామం చల్లవారిపల్లెకు చెందిన జయచంద్ర (37) శనివారం సాయంత్రం రొంపిచర్ల నుంచి తన స్వగ్రామం వైపు వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా పీలేరు నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సంఘటనా స్థలాన్ని రొంపిచర్ల ఎస్ఐ సుబ్బారెడ్డి సందర్శించి వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-తవణంపల్లి: తవణంపల్లి మండలంలో రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన ఎస్ఐ చిరంజీవి కథనం మేరకు.. చిత్తూరు జిల్లా గంగవరం మండలం కీలపట్ల హరిజనవాడకు చెందిన టీ మునేంద్ర, అతని అవ్వ టి నారాయణమ్మ (74) తన మోటార్ సైకిల్‌లో ఎక్కించుకుని కాణిపాకం గుడికి బయలుదేరారు. సుమారు మధ్యాహ్నం 2 గంటల సమయంలో చిత్తూరు - అరగొండ మార్గ మధ్యంలో తవణంపల్లి రాజా ఫోటో స్టూడియోను సమీపిస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవరు నిర్లక్ష్యం కారణంగా నారాయణమ్మ మీదికి దూసుకుపోయింది. ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. రోడ్డు ప్రమాద విషయమై టి మునేంద్ర ఇచ్చిన ఫిర్యాదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తవణంపల్లి ఎస్ఐ చిరంజీవి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇరిగేషన్ డివిజన్ ఈఈ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరులో నూతన ఇరిగేషన్ డివిజన్ ఈఈగా నాగార్జున రెడ్డి శనివారం మధ్యాహ్నం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించినారు. గతంలో ఎక్కువ రోజులు 2019 నుంచి పలమనేరు ఇరిగేషన్ శాఖలో ఈఈ గా పనిచేసిన విఎస్‌సి గిరి జూన్ 17వ తేదీ నెల్లూరుకి బదిలీ అయిన తర్వాత, నెలకు ఒక్కొక్కరి తరపున 2.5 నెలల్లో ఇద్దరు ఈఈ లు మారడం గమనార్హం. ప్రస్తుతం నెల్లూరులో విధులు నిర్వహిస్తున్న నాగార్జున రెడ్డి పలమనేరుకు ఎఫ్ఏసీగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇక్కడ ఎన్ని రోజులు విధులు నిర్వహిస్తారో అని సిబ్బంది, కాంట్రాక్టర్లు అధికారులు గుసగుసలాడుకోవడం గమనార్హం. శనివారం సాయంత్రం పలమనేరు ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో ఎం నాగార్జున రెడ్డి, జాయినింగ్, సురేష్ బాబు రిలీవింగ్ సందర్భంగా ఇరిగేషన్ డివిజన్ కార్యాలయ సిబ్బంది వీడ్కోలు, ఆహ్వాన కార్యక్రమం సందర్భంగా వారు ఇద్దరినీ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

ఘనంగా 'హంద్రీ -నీవా' కు జలహారతి

ప్రజాశక్తి-రామకుప్పం: మండల సరిహద్దు అయిన రాజుపేట, కిలాకపోడు హంద్రీ-నీవా కృష్ణ జలాలకు కూటమి నేతలు శనివారం మంగళ హారతులు చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా సాగు, తాగునీటికి ఎదురు చూస్తున్న వేళ కూటమి ప్రభుత్వంలో శ్రీశైలం నుంచి నీటిని తీసుకురావడం గొప్ప విషయం అన్నారు. దాదాపు 780 కిలోమీటర్ల మేర కుప్పం పరమ సముద్రానికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి రైతుల్లో ఆనందం నింపారన్నారు. నియోజవర్గంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చంద్రబాబు అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఆనంద రెడ్డి, మునస్వామి, నారాయణ చారి,ఆంజనేయ రెడ్డి,నరసింహులు, ఎంపీపీ సులోచన గుర్రప్ప,వెంకట్రామ గౌడు, ,రామ్మూర్తి, సీతాపతి, చిన్నకృష్ణ, విశ్వనాథ్, రఫీ, భూపతి, రవి రెడ్డి, వెంకటరమణ, చంద్రారెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

పారదర్శక అమలుకే స్మార్ట్ కార్డులు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - విజయపురం: ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా అమలు చేసేందుకే కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. మండలంలోని మహారాజపురం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగరి రెవెన్యూ డివిజనల్ అధికారిణి అనుపమ,తహసిల్దార్ కిరణ్, ఎంపీడీవో రాజేంద్ర, సర్వేయర్ శేఖర్, వీఆర్వో చరణ్, పంచాయతీ కార్యదర్శి సురేంద్ర కుమార్, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యవర్గ సభ్యుడు బాలసుబ్రమణ్యం రాజు పాల్గొన్నారు.

ది కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం లిమిటెడ్, కుప్పం
(సి ఆర్ నెం. 505, కుప్పం -517425, చిత్తూర్ జిల్లా)

యం.డి/రెస్కో/కుప్పం/అడ్మినిస్ట్రేషన్/ఎఫ్.నెం.319/డి .నెం.1097/25 తేదీ.30.08.2025

(మహాజన సభ సమావేశము)

కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘము యొక్క పాలకవర్గము వారి అనుమతితో, అగ్రికల్చరల్ అండ్ కోఆపరేటివ్ డిపార్ట్మెన్, ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వులను అనుసరించి సర్వసభ్యసమావేశము తేదీ.29.09.2025, సోమవారము ఉదయం 10.30 గంటలకు శ్రీ వి.జి.ప్రతాప్ కుమార్, చైర్మన్, రెస్కో, కుప్పం వారి అధ్యక్షతన, కుప్పం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణముయందు జరుగును. కావున సంఘపు సభ్యులందరు మహాజనసభకు విచ్చేసి క్రింద కనపరిచిన వివిధ చర్చనీయాంశములు (ఎజెండా) మీద తీర్మానముల ఆమోదం కోరడమైనది.

కార్యక్రమములు

1. పాలకవర్గము నివేదిక.
2. కుప్పం రెస్కో సొసైటీ బైలా సవరణ గురించి.
3. కమీషనర్ ఫర్ కోఆపరేషన్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్, గుంటూరు వారు u/s 51, APCS Act, 1964 ఉత్తర్వుల మేరకు, అడిషనల్ రిజిస్ట్రార్ / విచారణ అధికారి నివేదికను సమర్పించుట గురించి.
4. కాన్స్టిట్యూషన్ మహాజన సభ గురించి.
5. ఇతరములు: చైర్మన్, రెస్కో, కుప్పం వారి అనుమతితో,

స్థలము:కుప్పం
తేదీ: 30.08.2025

పాలకవర్గ అనుమతితో
మేనేజింగ్ డైరెక్టర్,
రెస్కో, కుప్పం.

(విద్యుత్ వినియోగదారుల పిర్యాదు నెంబరు, రెస్కో, కుప్పం :1912
(Electricity Power Complaint Number, RESCO, Kuppam : 1912)